నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

రంగారెడ్డి

బుధవారం 3 జనవరి 2024
WEDNESDAY, JANUARY 3, 2024
RANGAREDDY
పేజీలు PAGES : 8




# ఫార్మా సిటీ.. కొలువు గ్యారెంటీ ?

- యథాతథంగా ఫార్మా సిటీని కొనసాగించాలని ప్రభుత్వ నిర్ణయం
- ఇంటికో ఉద్యోగమిస్తామని గతంలోనే ప్రకటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనతో భూ నిర్వాసితుల్లో చిగురిస్తున్న ఆశలు
- ఊపిరి పీల్చుకున్న ఫార్మా అనుబంధ పరిశ్రమలు, 'రియల్' వ్యాపారులు
- ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం భూసేకరణ
- పరిహారంతో పాటు 121 గజాల ఇంటి స్థలం కేటాయింపు

6

భూ నిర్వాసితుల ఆందోళనతో ఫార్మా సిటీ రద్దు నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకున్నది. యథాతథంగా ఫార్మా సిటీని కొనసాగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో ఇంటికో ఉద్యోగమూ వస్తుందని భూ నిర్వాసితుల్లో ఆశలు చిగురించాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం భూములను సేకరించగా, పరిహారంతో పాటు 121 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించింది. ఇంటికో ఉద్యోగమిస్తామని సైతం ప్రకటించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీని రద్దు చేస్తామన్న ప్రకటనతో భూ నిర్వాసితులు అయోమయానికి గురైన విషయం తెలిసిందే. ఫార్మా సిటీ రద్దు నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవడంతో భూ నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం వేలాది ఎకరాల భూములను కొనుగోలు చేసిన పారిశ్రామికవేత్తలు, పెద్ద ఎత్తున వెంచర్లు ఏర్పాటు చేసిన 'రియల్' వ్యాపారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు.

– ఇబ్రహీంపట్నం, జనవరి 2




# బంధువొచ్చేనా !

## ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ

- 'దళితబంధు' కోసం లబ్ధిదారుల ఎదురు చూపులు
- ప్రస్తుతం అకౌంట్లను ఫ్రీజ్ చేయడంతో అయోమయం
- రెండో విడుత అటకెక్కుతుందేమోనని ఆందోళన
- రంగారెడ్డి జిల్లాలో మొదటి విడుతలో 697 మందికి అందిన 'దళితబంధు'
- రెండో విడుతలో 8వేల మందికి ఇవ్వాలని గత ప్రభుత్వ నిర్ణయం
- దళితబంధు పథకాన్ని కొనసాగించాలని అధికారులకు విన్నపాలు

పేదరికంలో మగ్గుతున్న దళితుల అభ్యున్నతి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని తీసుకొచ్చింది. మొదటి విడుత విజయవంతంగా లబ్ధిదారులకు అందజేయగా దళితుల దశదిశ మారి వారి కుటుంబాల్లో వెలుగులు నిండాయి. రెండో విడుత కింద అర్హులను ఎంపిక చేసిన అధికారులు లబ్ధిదారులతో అకౌంట్లను సైతం తెరిపించారు. అంతలోనే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పథకానికి బ్రేక్ పడింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు లబ్ధిదారుల అకౌంట్లను ఫ్రీజ్ చేయించడంతో పథకం అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. 'దళితబంధు'ను కొనసాగిస్తుందా.. లేదా.. అటకెక్కినట్టేనా.. అన్న దానిపై ఉత్కంఠ నెలకొన్నది. రంగారెడ్డి జిల్లాలో మొదటి విడుతలో 697 మందికి 'దళిత బంధు' ఇవ్వడంతో ట్రాక్టర్, ట్రాలీ ఆటో, కోళ్ల ఫాం, మినీ డెయిరీ, డయాగ్నస్టిక్ ల్యాబ్, సెంట్రింగ్, పేపర్ ప్లేట్ల తయారీ వంటి యూనిట్లను నెలకొల్పుకోగా, వారి జీవితాల్లో బతుకుదెరువుకు కొత్త బాటలు పడ్డాయి. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో 8వేల మందికి రెండో విడుత కింద సాయం అందించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేయగా, ఎన్నికలు రావడంతో ఎదురుచూపులే మిగిలాయి. దళిత బంధు పథకాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అధికారులను దళితులు వేడుకుంటున్నారు.

– రంగారెడ్డి, జనవరి 2 (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..



### 'బంధు'వొస్తుందని కొండంత ఆశతో ఉన్నా..

రెండో విడుత దళిత బంధు వస్తదని కొండంత ఆశతో ఉన్నా. కేసీఆర్ ప్రభుత్వంలో దళితులకు సముచిత స్థానం దక్కింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందో.. లేదోనన్న సందిగ్ధత ఉన్నది. దళితబంధు వస్తే బతుకుదెరువు కోసం ఏదైనా వ్యాపారం చేసుకుందామనుకుంటే నిరాశే మిగిలింది. ప్రభుత్వం తలుచుకుంటే దళితులకు చేయూతనందివచ్చు. ఈ అద్భుతమైన పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించాలని కోరుకుంటున్నా. – బాకపురం రామస్వామి, అంతారం గ్రామం, చేవెళ్ల మండలం

# బంక్‌ల వద్ద బారులు

- కేంద్ర ప్రభుత్వ ఆంక్షలతో ట్యాంకర్ యజమానుల సమ్మె
- నిలిచిన ట్యాంకర్ల రాకపోకలు.. పెట్రోల్ బంక్‌ల్లో గందరగోళ పరిస్థితి
- ఉదయం నుంచే బంక్‌ల వద్ద బారులు తీరిన వాహనదారులు
- కొన్ని బంక్‌ల్లో నోస్టాక్ బోర్డులు.. గంటల తరబడి రోడ్లపై ట్రాఫిక్ జామ్
- పెట్రోల్, డీజిల్ ట్యాంకులు వస్తాయని అధికారులు తెలిపినా పట్టించుకోని జనం

7



వికారాబాద్‌లో వాటర్ క్యాన్‌లో పెట్రోల్ తీసుకెళ్తున్న యువకుడు



రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలోని పెట్రోల్ బంక్‌లో బారులుదీరిన వాహనాలు